క్లుప్తంగా

కలిసికట్టుగా పనిచేద్దాం



వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎల్లసిరి గోపాల్‌రెడ్డి

చిల్లకూరు : గూడూరు మున్సిపాలిటీలో విలీనమైన రెండు వార్డులు చిల్లకూరులో ఉన్నాయని, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించుకుందామని సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన గురువారం చిల్లకూరులో వైఎస్సార్ సీపీ నాయకులతో సమావేశమయ్యారు. పార్టీకి దూరంగా, తటస్థంగా ఉన్న వారిని ఆహ్వానించి ప్రచారంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నందవరం సుబ్బారావు, చల్లా అంకయ్య, రవీంద్రరెడ్డి, రాజేష్‌రెడ్డి, తేజా, వీరయ్య, రవి, శ్రీహరి, సీతారామిరెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

12 మంది వలంటీర్ల రాజీనామా

దక్కిలి: మండలంలోని మాధవయ్యపాళెంలో ఆరుగురు, శ్రీపురంలో ముగ్గురు, తీర్థంపాడులో ఇద్దరు, డక్కిలిలో ఒక వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోకు అందజేశారు. నిస్వార్థంగా సేవ చేస్తున్న తమపై టీడీపీ, జనసేన నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడంతో మనస్తాపం చెంది రాజీనామా చేశామని వలంటీర్లు వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

కలువాయిలో ఆరుగురు..

కలువాయి: మాదన్నగారిపల్లి సచివాలయం పరిధిలోని ఇద్దరు, కేశమనేనిపల్లి సచివాలయం పరిధిలో నలుగురు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో ప్రభాకర్‌కు అందజేశారు.

జగనన్నను మరోసారి గెలిపించుకుందాం



కమ్మవారిపాళెంలో మేరిగ మురళీధర్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

చిల్లకూరు: సంక్షేమ పథకాలతోపేదలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్న సీఎం జగనన్నకు అండగా నిలవాలని గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు. ఆయన గురువారం బూదనం, కమ్మవారిపాళెం, గుత్తావారిపాళెం, కడివేడు, తిమ్మనగారిపాళెంలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కడివేడు ఎంపీటీసీ దర్శిగుంట శైలజ, కమ్మవారిపాళెం, తిమ్మనగారిపాళెం, ఓడూరు సర్పంచులు చిట్టేటి నారాయణ, గిద్దలూరు సుమలత, నాగిశెట్టి శారదమ్మ, కనపర్తి దిలీప్‌రెడ్డి, పసల చిరంజీవి, పెనుబోలు జానకిరామిరెడ్డి, వెదనపర్తి మనోజ్‌కుమార్‌రెడ్డి, జక్కంరెడ్డి జనార్ధనరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నక్కా రాజేష్, రాజనేని పిచ్చయ్య నాయుడు, పచ్చా సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

కోట: మండలంలోని చిట్టేడులోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శేషవర్ధన్‌రావు గురువారం తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ గ్రూపుల్లో ప్రవేశానికి మే 15వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండండి



ప్రచారం చేస్తున్న మేరిగ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు మేరిగ రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన గురువారం గూడూరులోని 32, 33 వార్డుల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ నేడు అమలవుతున్న సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. చంద్రబాబును నమ్మి ఓటు వేస్తే గతంలోలా మోసం చేస్తాడన్నారు. పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, నాసిన నాగులు, మాజీ కౌన్సిలర్లు క్రిష్ణప్రసాద్‌రెడ్డి, అన్నంమురళీ, సుధాకర్, మీరయ్య, సురేంద్రబాబు, హర్ష, వాసు, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల సీజ్

వాకాడు : బసమ్మ కండ్రిగ రొయ్యల కాలవ నుంచి ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను గురువారం పోలీసులు సీజ్ చేశారు. ఎస్ఐ పవన్‌కుమార్ మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కేసు నమోదు చేస్తామన్నారు.

వెంకటగిరి కోటలో జనప్రవాహం

- నేదురుమల్లి నామినేషన్‌కు పోటెత్తిన జనం
- ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు



వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అశేష జనవాహిని

వెంకటగిరి(సైదాపురం) : వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమారరెడ్డి నామినేషన్‌కు అభిమానులు పోటెత్తారు. భానుడు భగభగమండుతున్నా లెక్క చేయకుండా జనజాతరలా కదిలి వచ్చారు. జైజగన్.. జై రామన్నా... అన్న నినాదాలతో వెంకటగిరి పట్టణం హోరెత్తింది. స్థానికులు అడగడుగునా పూలవర్షం కురిపించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తి, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, వెంకటగిరి రాజా కుటుంబ సభ్యులు, ఎస్వీబీసీ చైర్మన్ వీబీ సాయికృష్ణయాచేంద్ర, సర్వజ్ఞ కుమార యాచేంద్ర, నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి, కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ మస్తాన్‌యాదవ్, నేదురుమల్లి కుటుంబ సభ్యులు ఉదయం 10 గంటలకు నేదురుమల్లి నివాసం నుంచి ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ క్రాస్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, త్రిభువని సెంటర్, మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది. త్రిభువని సెంటర్ వద్దనున్న నేదురుమల్లి కాంస్య విగ్రహానికి పూలు చల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయానికి మధ్యాహ్నం 12 గంటలకు చేరుకున్నారు. నేదురుమల్లి ప్రచార వాహనానికి ముందు మరో వాహనంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతుశారద, మున్సిపల్ చైర్ పర్సన్ నక్కాభానుప్రియ, మహిళా కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఫ్యాను నమూనా గుర్తును చూపుతూ, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.

ఆకట్టుకున్న కళాప్రదర్శనలు

నేదురుమల్లి నామినేషన్ ర్యాలీలో కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువత పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సందడి చేశారు. దీంతో వెంకటగిరి పట్టణం దద్దరిల్లింది.

అన్ని దారులు వెంకటగిరి వైపే

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వెంకటగిరి పట్టణం, రూరల్‌తోపాటు కలువాయి, సైదాపురం, రాపూరు, డక్కిలి, బాలాయపల్లి మండలాల నుంచి వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక బస్సులు, ట్రాక్టర్లు, ఆటోలు, మోటారుసైకిళ్లతోపాటు పలు వాహనాలతో ఉత్సాహంగా చేరుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, వెందోటి మధురెడ్డి, మండల కన్వీనర్లు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వెందోటి కార్తీక్‌రెడ్డి, మన్నారపు రవికుమార్‌యాదవ్, కలువాయి జెడ్పీటీసీ అనీల్‌కుమార్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, కె మోహన్‌రావు, జీ శివకుమార్, కె.నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న నేదురుమల్లి, వీబీ సాయికృష్ణ యాచేంద్ర



విజయం తనదేనంటున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

నామినేషన్‌కు తరలిన జనం



సైదాపురం నుంచి వెంకటగిరికి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు

దక్కిలి: వెంకటగిరిలో వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ట్రాక్టర్లు, ఆటోలు, బైక్‌లు, కార్లతో ర్యాలీగా బయలుదేరారు. పార్టీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ జి.రాజశేఖర్, డి.రవీంద్రారెడ్డి, ఎం.నారాయణరెడ్డి, ఎం.మునిరామ్‌రెడ్డి, పి.దశరథరామిరెడ్డి, ఎ.మల్లికార్జునరెడ్డి, బి.కృష్ణ, జి.శ్రీనివాసులు నాయుడు, కె.మధురెడ్డి, చిరంజీవి, బి.భాస్కర్‌నాయుడు, వేణునాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాపూరు నుంచి..

రాపూరు : వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నామినేషన్‌కు రాపూరు మండలం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. సీనియర్ నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

కలువాయి నుంచి..

కలువాయి: వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి నామినేషన్‌కు మండలం నుంచి జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.



రాపూరు నుంచి వెళుతున్న నాయకులు



కలువాయి మండలం నుంచి బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు



తన అభిమాన నేత వైఎస్సార్ చిత్ర పటంతో ప్రచారం



అమ్మ నేదురుమల్లి రాజ్యలక్ష్మి ఆశీర్వాదం తీసుకుంటున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



ర్యాలీలో యువతీయువకుల కోలాటం..



దక్కిలి: తీర్థంపాడు నుంచి బైక్ ర్యాలీ చేపట్టిన నాయకులు

వైఎస్సార్ సీపీకి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మద్దతు



నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులతో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

గూడూరూ రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు మద్దతు ఇస్తున్నట్లు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. వారు గురువారం గూడూరులోని సనత్‌నగర్‌లో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచినట్టు పేర్కొన్నారు. రెండేళ్లు కరోనా మహమ్మారి పట్టిపీడించినా మొక్కవోని ధైర్యంతో ప్రజలకు పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నకు దక్కుతుందన్నారు. అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించినట్టు గుర్తు చేశారు. కేంద్ర నీతి ఆయోగ్ నివేదికలోనూ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు మాదిగ మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి నేరుగా ప్రజల వద్దకే పరిపాలనను తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితవాడల్లో శ్మశాన వాటికల సమస్యల పరిష్కారానికి మూడు రోజుల్లోనే జీవో నంబర్ 142 విడుదల చేసినట్టు తెలిపారు. తద్వారా దళితకాలనీల్లో శ్మశానవాటికలకు ఎకరా భూమిని కేటాయించిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. చంద్రబాబు, మందకృష్ణ మాదిగ మాటలు నమ్మి మోసపోవద్దని మాదిగలను కోరారు. చంద్రబాబు హయాంలో 1999 నుంచి 2004 వరకు మాదిగలకు 22 వేలు ఉద్యోగాలు వచ్చాయని అబద్దాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. మాదిగలు, ఉపకులాల వారు చంద్రబాబు, మందకృష్ణ మాయలో పడకుండా సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ గూడూరు నియోజవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, శమంత్‌కుమార్‌రెడ్డి, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం, దామోదర్, సుందరం, పల్లాల శ్రీను పాల్గొన్నారు.

వెంకటగిరిలో 31 మంది నామినేషన్లు దాఖలు



నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తున్న నేదురుమల్లి గౌతమ్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల ఘట్టం గురువారం ముగిసింది. వివిధ పార్టీలకు చెందిన 31 మంది నామినేషన్లు దాఖలు చేసినట్టు రిటర్నింగ్ అధికారి ధ్యానచంద్ర తెలిపారు. వైఎస్సార్ సీపీ తరుపున నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి -3, నేదురుమల్లి గౌతమ్‌రెడ్డి తరఫున -2, టీడీపీ తరఫున కురుగొండ్ల రామకృష్ణ-2, కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ-2 నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులు వయ్యూరు ఆర్ముగన్, షేక్ మహ్మద్ రఫీ, చాట మునిరాజ, దొంతు వెంకటముని, జైభారత్ నేషనల్ పార్టీ ముప్పాల శ్రీరామరాజు, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) షేక్ షఫీ-3, నీతి నిజాయితీ పార్టీ ఎస్ నాగరాజు-1, భారత చైతన్య యువజన పార్టీ చెముకుల శివకృష్ణ, సమాజ్‌వాది పార్టీ పాతపాటి చిరంజీవి నామినేషన్‌లు దాఖలు చేసినట్టు సహాయ రిటర్నింగ్ అధికారి సాంబశివరావు తెలిపారు.

నెలటూరులో వైఎస్సార్‌సీపీ ప్రచారం



ప్రచారం చేస్తున్న మహేంద్రరెడ్డి

గూడూరు రూరల్ : జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం నెలటూరులో ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. చంద్రబాబును నమ్మితే నట్టేట ముంచుతాడన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. వావదూరు ఎంపీటీసీ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, సుధాకర్, సురేష్, వీనయ్య, మణి, సుబ్బు, చరణ్, మునిక్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి



కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్

చిల్లకూరు : జిల్లాలో ఉపాధి పనుల్లో లక్ష మందికి పైగా పని చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఆయన గురువారం బూదనంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. మినీ అమృత్ సరోవర్ పనులు తక్కువ లోతుతో చేస్తుండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రస్తుతం 75 వేల మంది కూలీలు పనిచేస్తున్నారని తెలిపారు. ఆ సంఖ్యను లక్షకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పని కావాలని అడిగిన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డులు అందజేసి పని కల్పిస్తామన్నారు. ప్రస్తుతం జిల్లాలో వేగంగా మినీ అమృత్ సరోవర్ పనులు చేపడుతున్నామని, ఒక పనికి రూ.7 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చు చేస్తున్నామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉదయం ఆరు గంటలకు పనికి వచ్చి పది గంటలలోగా పూర్తి చేసుకుని వెళ్లాలని పేర్కొన్నారు.

చివరి రోజు 10 నామినేషన్లు



నామినేషన్ దాఖలు చేస్తున్న మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం 10 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి ఎం.కిరణ్‌కుమార్ తెలిపారు. వైఎస్సార్ సీపీ తరఫున మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి ఒక సెట్, టీడీపీ నుంచి పాశం సునీల్‌కుమార్, గోను సంధ్యారాణి, పాశం జశ్వంత్‌కుమార్, పాశం సురేష్‌కుమార్ నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా బిక్కి వెంకటరమణయ్య, దార్ల సునీల్‌రాజు, యాలపల్లి శ్రీనివాసులు, బొడ్డు మురళి, పల్లి కోటేశ్వరరావు నామినేషన్లు వేశారు.



ఆర్వోకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి యాలపల్లి శ్రీనివాసులు

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

వెంకటగిరి రూరల్ : జేఈఈ మెయిన్స్ పరీక్షలో వెంకటగిరికి చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆల్ ఇండియా లెవల్‌లో పొన్నా సాయినితీష్ 1,741వ ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 214వ ర్యాంకు, ఒ.చక్రేష్ 4,516 ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో 910వ ర్యాంకు సాధించారు. భువనేశ్వరి 7,528 ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ కేటగిరలో 1,022వ ర్యాంకు సాధించారు.

మలేరియాపై అవగాహన ర్యాలీ

రాపూరు : ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ సుదర్శనమ్మ మాట్లా డుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

క్లుప్తంగా

మిర్చి పంటకు తెగుళ్లు



తెగుళ్లకు మందులు పిచికారీ చేస్తున్న రైతు

ఓజిలి: మిర్చి పంటకు తెగుళ్లు విజృంభిస్తుండడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. మండల పరిధిలోని మానమాల, కురుగొండ, చిలమానుచేను, పెదపరియ, ముమ్మాయపాళెం, మాచవరం, తిరుమలపూడి తదితర గ్రామాల్లో వెయ్యి ఎకరాలకు పైగా రైతులు మిర్చి పంటను సాగు చేశారు. సాగు చేసినప్పటి నుంచి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బూడిద, పండ్లాకు, ఎండు కొమ్మ, వైరస్ తెగుళ్లు ఆశించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎండుకొమ్మ తెగులు వ్యాపించి మొలక దశలోనే ఎండిపోతున్నాయి. ఆకుముడత తెగులుతో ఆకులు ముడుచుకుపోతున్నాయి. ఈ తెగుళ్లు ఎక్కువగా ఆశించడంతో రైతులు ఎన్ని మందులు పిచికారీ చేసినా తెగులు అదుపులోకి రావడం లేదని వాపోతున్నారు.

పండ్లూరులో అగ్నిప్రమాదం



ప్రమాదంలో కాలిపోయిన చెట్లు

నాయుడుపేట టౌన్: మండల పరిధిలోని పండ్లూరు గ్రామ సమీపంలో గురువారం అగ్నిప్రమాదం సంభవించింది. పండ్లూరు గ్రామానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో రామిశెట్టి రామమూర్తికి చెందిన మామిడి తోటలు, దానికి అనుబంధంగా మిరప, వంగ తోటలు ఉన్నాయి. వాటికి సమీపంలో ఉన్న భారీ చెట్లు, ముళ్ల పొదల్లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి.ఈ సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారి శ్యామ్‌బాబు సారథ్యంలో ఫైర్ సిబ్బంది ఏసీ బాబు, హెచ్ బాలాజి, సీహెచ్ నాగరాజు, కే పోలయ్య వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలు మామిడి తోటల సమీపంలోకి చేరుకోవడంతో వాటిని అగ్నిమాపక శాఖ అధికారులు అదుపులోకి తెచ్చారు. దీంతో చాలావరకు నష్టం నివారించగలిగినట్లు అధికారులు తెలిపారు. సుమారు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు.

మలేరియా నివారణపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఓజిలి: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఓజిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గురువారం ర్యాలీ నిర్వహించారు. నాయుడుపేట మలేరియా సబ్ యూనిట్ అధికారి చిన్నయ్య మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలన్నారు. దోమల ద్వారా మలేరియా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాపిస్తుండడంతో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీటిని కాచి చల్లార్చి తీసుకోవాలని తెలియజేశారు. జ్వరాల తీవ్రత అధికంగా ఉంటే వైద్యులను సంప్రదించి సూచనలు పాటించాలని చెప్పారు. ఈయన వెంట సీహెచ్ఓ సుబ్బరామయ్య, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డీవీ సత్రంలో మలేరియాపై ర్యాలీ



డీవీ సత్రం పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ

దొరవారిసత్రం: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చైతన్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పలు నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై ర్యాలీ చేశారు. డాక్టర్ చంద్రకళ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

చిల్లకూరు : జిల్లాలో ఉపాధి పనుల్లో లక్ష మందికి పైగా పని చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఆయన గురువారం బూదనంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. జిల్లాలో ప్రస్తుతం 75 వేల మంది కూలీలు పనిచేస్తున్నారని తెలిపారు. ఆ సంఖ్యను లక్షకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఏపీడీ చంద్రశేఖరరాజు, పీవో గిరిబాబు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్

నామినేషన్‌కు వెళుతున్న కిలివేటి సంజీవయ్యకు దిష్టితీస్తున్న ట్రాన్స్‌జెండర్లు, సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య నామినేషన్ వేసిన సందర్భంగా పార్టీ శ్రేణుల భారీ ర్యాలీ





జనజాతరలా కిలివేటి నామినేషన్

- నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- ప్రతి కూడలి వద్ద సంజీవయ్యకు హారతులతో ఘనస్వాగతం

నాయుడుపేటటౌన్/తడ/ఓజిలి/సూళ్లూరుపేట/రూరల్/డీవీ సత్రం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి బరిలో నిలిచిన కిలివేటి సంజీవయ్య గురువారం పార్టీ శ్రేణుల కోలాహలం నడుమ నామినేషన్ వేసేందుకు సూళ్లూరుపేటకు వాహనాల్లో భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ముందుగా సంజీవయ్యతో పాటు ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, కలిలి మాధవ రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, మద్దాలి సోమ శేఖర్ రెడ్డి, బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్యతోపాటు నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి పట్టణంలోని విజయగణపతి ఆలయంలో పూజలను నిర్వహించారు. నామినేషన్ పత్రాలతో ఆలయం వద్దకు వచ్చిన సంజీవయ్య ఆయన సతీమణి కిలివేటి సుభాషిణికి ఆలయ చైర్మన్ మల్లికార్జున రెడ్డి వేదపండితులతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజల అనంతరం సంజీవయ్య నామినేషన్ పత్రాలపై ఆలయం వద్ద సంతకాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు నాయకులు వాహనాల ర్యాలీని ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ట్రాన్స్‌జెండర్‌లు ఎమ్మెల్యేకు గుమ్మడి కాయలు, టెంకాయలు, నిమ్మకాయలతో కర్పూరా హారతులతో దిష్టితీసి వారి పద్ధతిలో ఆశీర్వాదాలు అందించారు. పిచ్చిరెడ్డితోపు వీధిలోని విజయ గణపతి ఆలయం నుంచి మోటార్ బైక్‌లు, కార్లు తదితర వాహనాల ర్యాలీలో ఎమ్మెల్యేతో పాటు నాయకులు ప్రజలకు అభివాదం చేస్తూ గాంధి పార్కు, పడమటి వీధి, శివాలయం, గడియారం సెంటర్, దర్గా వీధి, పాత బస్టాండ్ మీదుగా నామినేషన్ వేసేందుకు సూళ్లూరుపేటకు తరలివెళ్లారు. పట్టణంలో ప్రతి కూడలి వద్ద ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సంజీవయ్యకు మద్దతు తెలిపి వాహనాల ర్యాలీలో పాల్గొని సంజీవయ్యా.. విజయోస్తు అంటూ ఆశీర్వాదించారు. పట్టణంలోని జువ్వలపాళెం క్రాస్ రోడ్డు వద్ద ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి, దేవారెడ్డి విజయులు రెడ్డి, జలదంకి విజయులు రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ ధనలక్ష్మి, పార్టీ జిల్లా ప్రధాన కార్యాదర్శి ఒట్టుకు కిషోర్ యాదవ్ తదితర నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలతో ర్యాలీగా తరలివచ్చారు. సంజీవయ్యకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందలు తెలిపారు. పలు విద్యాసంస్థలకు చెందిన కరస్పాండెంట్‌లు, వాణిజ్య, వ్యాపార సంఘ నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు సంజీవయ్యకు శాలువలు కప్పి సత్కరించి దీవెనలు అందించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరింబాయి చెంచయ్య, కామిరెడ్డి అమరేందర్ రెడ్డి, దొంతాల రాజశేఖర్ రెడ్డి, ఆకులు కుబేరు మణి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు రాధ, పార్టీ మహిలా రాష్ట్ర కార్యదర్శి రత్నశ్రీ, పడగాల శివ ప్రదీప్, గంధవల్లి సిద్దయ్య, దార రవి, చదలవాడ కుమార్, మెస్ భాస్కర్ రెడ్డి, కావేరిపాకం అశోక్ కుమార్, బంగారు బాబు, బాలు, నల్లారి ప్రకాశం, పోట్లాపూడి రాజేష్, చంద్రా రెడ్డి, కె.భవాన్, పి.రాహుల్ తేజ రెడ్డి పాల్గొన్నారు.



విజయ గణపతి ఆలయం వద్ద సంజీవయ్య

నేను మీ సేవకుడిని.. ఆదరించండి!

నాయుడుపేటటౌన్: మీ బిడ్డగా సేవలందిస్తా.. మీ సేవకుడినే.. ఆదరించండి అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య నియోజకవర్గ ప్రజలను కోరారు. పట్టణంలోని విజయ గణపతి ఆలయం వద్ద గురువారం పూజలు నిర్వహించిన అనంతరం సంజీవయ్య విలేకరులతో మాట్లాడారు. జగనన్న ఆశీసులతోపాటు నాయకులు, కార్యకర్తలు ప్రజల దీవెనలతో నేడు చివరి సెట్ నామినేషన్ వేస్తున్నానని అన్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు తనను గెలిపించి, సూళ్లూరుపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ప్రజలు నిరుపించారన్నారు. ఈ ఐదేళ్లలో నియోజవర్గంలో కోట్లాది నిధులతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. మూడో సారి హ్యాట్రిక్ విజయాన్ని అందించి నియోజకవర్గం మరింత అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. మీ సేవకుడిగా మీలో ఒకడిగా ఉంటానని సంజీవయ్య పేర్కొన్నారు. మే నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ అందించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎం చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.



నామినేషన్‌కు ర్యాలీగా వస్తున్న కార్లు

నామినేషన్ పత్రాలతో పూజలు

సూళ్లూరుపేట ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య గురువారం నామినేషన్ దాఖలుకు సంబంధించి పత్రాలతో పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యే ఆయన సతీమణి కిలివేటి సుభాషిణితో నేరుగా పిచ్చిరెడ్డితోపులో ఉన్న విజయగణపతి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అక్కడి నుంచి నేరుగా గ్రామ దేవత పోలేరమ్మ ఆలయం వద్ద ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలను జరిపి సంజీవయ్యకు ఆశీర్వాదం అందించారు. హజరత్ అమీర్‌షావలీ దర్గా వద్ద స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు షేక్ రహమతుల్లా, కింగ్స్‌వే జీలాని, షేక్ షబ్బీర్, రఫీ, ఆస్మాయిల్ తదితర నాయకులుతో కలసి ప్రార్ధనలు నిర్వహించడంతో అక్కడి దర్గా ముజావర్ సుభాని ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్యకు ఆశీర్వాదాలు అందించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ర్యాలీగా వెళ్లిన నాయకులు

తడ మండల పార్టీ అధ్యక్షులు కే ఆర్ముగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగ్రామం కాదలూరుతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన నాయకులు, అభిమానులు పార్టీ సీనియర్ నాయకులు కిలివేటి విజయ్ ఆధ్వర్యంలో సూళ్లూరుపేటకు తరలివెళ్లారు.

నామినేషన్‌కు తరలిన జనం



తరలి వచ్చిన దివ్యాంగులను కలిసిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ఓజిలి నుంచి మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, నాయకులు జే బాబురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, పాల్చూరు శ్రావణి, అర్ధమాల రవీంద్రబాబు పాల్గొన్నారు.

డీవీ సత్రం నుంచి..

దొరవారిసత్రం మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

పట్టణం జనసంద్రం

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య గురువారం నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాలనుంచి సుమారు పదివేల మంది వరకు విచ్చేయడంతో సూళ్లూరుపేట పట్టణం జనసంద్రంగా మారింది. పట్టణంలో ఎక్కడ చూసినా జనమే జనంగా కనిపించారు. సంజీవయ్య నాయుడుపేట పూజా కార్యక్రమాలను ముగించుకుని సుమారు వంద కార్లతో నాయుడుపేట నుంచి సూళ్లూరుపేటకు ర్యాలీగా వచ్చారు. బస్టాండ్ సెంటర్ వద్ద వేలాది మంది జన స్పందన చూసి వెంటనే బజారు వీధులగుండా ర్యాలీ నిర్వహించారు.









దీవీ సత్రం నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులు, తడ నుంచి బయల్దేరిన నాయకులు, నాయుడుపేట అమీర్‌షావలీ దర్గాలో ఆశీర్వాదమందుకుంటున్న సంజీవయ్య, జువ్వలపాళెం క్రాస్ రోడ్డు వద్ద ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి

పేద పిల్లలకు కార్పొరేట్ చదువులు

- రూపురేఖలు మారిన ప్రభుత్వ పాఠశాలలు
- ఇంగ్లీషు మీడియం, సీబీఎస్‌ఈ సిలబస్ అమలు
- పేదపిల్లలు ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

పెళ్లకూరు: ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకాకూడదు. ప్రతి పేద విద్యార్థి బాగా చదివి మేధావులుగా ఎదిగి, మంచి భవిష్యత్తులో స్థిరపడాలనే సంకల్పంతో ఈ ప్రభుత్వం అమ్మ ఒడి, నాడు-నేడు, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు అమలు చేసింది. అందువల్ల చిన్నారులను బడికి పంపే తల్లి ఖాతాలో ఏటా క్రమం తప్పకుండా రూ.15 వేలు జమ చేసింది. పాఠశాల ప్రారంభం రోజే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం, షూ, టై, బెల్ట్ పంపిణీ చేసింది. ఈ ప్రభుత్వంలో బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి పేద కుటుంబాలకు చెందిన పిల్లలందరూ నాణ్యమైన అత్యున్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు మన బడి నాడు-నేడు పథకాన్ని అమలు చేశారు.

పాఠశాలలో విద్యార్థులు ఇష్టంగానూ, శ్రద్ధగానూ చదువుకోవడానికి అనేక సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేశారు. గతంలో పాఠశాలల్లో సరైన వసతులు లేకపోవడం పిల్లలంతా నేలపై కూర్చొని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రభుత్వం అందమైన బల్లలు, నాణ్యతతో కూడిన బ్లాక్‌బోర్డు, ఫ్యాన్లు, లైట్లు తరగతి గదిలో ఏర్పాటు చేసింది. గతంలో పాఠశాలల్లో వసతులు లేక అత్యవసర సమయాల్లో చెట్ల చాటుకు, పొదలమాటుకు వెళ్లి మూత్ర విసర్జన చేసుకునేవారు. ఈ ప్రభుత్వం పూర్తి స్థాయి వసతులతో మరుగుదొడ్లు నిర్మించి కావాల్సిన నీటి వసతులు కల్పించింది. ముఖ్యంగా పాఠశాలల్లో తాగునీరు విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేయడం, తద్వారా మంచినీటిని విద్యార్థులకు అందిస్తున్నారు. కొత్త భవనాలు నిర్మించి తరగతి గదులు విశాలంగా ఉండేలా గాలి, వెలుతురు వచ్చేలా ఆరోగ్యకర వాతావరణంలో తీర్చిదిద్దారు. తరగతి గదిలో విద్యార్థులకు ఆటంకం లేకుండా అన్ని పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు.

పాఠశాలలకు ప్రతి విద్యార్థి సంతోషంగా చేరుకోవాలనే ఉద్దేశంతో కార్పొరేట్ పాఠశాలలకు వెళ్లే మాదిరిగా విద్యార్థులందరికీ జగనన్న విద్యాకానుక ద్వారా స్కూల్‌బ్యాగ్, బూట్లు, సాక్స్‌లు, నోట్‌పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఇంగ్లీషు డిక్షనరీ, యూనిఫాం, బెల్టు అందించారు.

గోరుముద్దతో పౌష్టికాహారం

మధ్యాహ్నం జగనన్న గోరుముద్ద పేరుతో ప్రతి వారం మెనూతో కూడిన పౌష్టికాహారాన్ని అందించారు.



నాడు-నేడు కింద అభివృద్ధి చేసిన పాఠశాల


విద్యార్థుల్లో ఐరన్, క్యాల్షియం పెరుగుదల కోసం క్రమం తప్పకుండా రాగిజావ, చిక్కీలతో పాటు వారానికి ఐదు కోడిగుడ్లు అందించడం విశేషం. కంటి వైద్య పరీక్షలు చేయిస్తూ దృష్టి లోపం ఉన్న వారికి వైద్యం చేయించడం, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు.

తరగతి గదులు ఆకర్షణీయంగా ఉండేలా డిజిటల్ క్లాస్ రూమ్స్ రూపొందించారు. పాఠశాలలో అడుగుపెట్టే విద్యార్థిని పాఠశాల వాతావరణం ఇట్టే ఆకర్షించేలా గోడలపై కుడ్య చిత్రాలు, బోధనకు ఉపయోగకరంగా ఉండే బొమ్మలతో పాటు నాలెడ్జ్‌ను పెంపొందించేలా దేశ చిత్రాలు, జాతీయ నాయకుల చిత్రాలు, ప్రపంచ గుర్తింపు కలిగిన బొమ్మలను గోడలపై రూపొందించారు.

పాఠశాలల్లో బాలబాలికలకు వేర్వేరుగా అత్యాధునిక మరుగుదొడ్లు, అందుబాటులోకి తీసుకొచ్చారు. ముఖ్యంగా 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు, ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ద్వారా విద్యను బోధిస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంతో పాటు సీబీఎస్‌ఈ సిలబస్ అమలు చేయడం వల్ల ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదువుకొనే అవకాశం లభించింది.

నియోజకవర్గంలో మొత్తం పాఠశాలలు	391
నాడునేడు కింద ఆధునీకరించబడినవి	255
నాడునేడు కింద ఖర్చు	రూ.94.69 కోట్లు
పాఠశాలల్లో ఉపాధ్యాయులు సంఖ్య	1154
విద్యార్థుల సంఖ్య	26548
2018-19లో విద్యార్థుల సంఖ్య	25014
పెరిగిన విద్యార్థుల సంఖ్య	1534


పాఠశాలలు బాగా అభివృద్ధి చేశారు



పేద పిల్లలు మాత్రమే చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు ఈ ఐదేళ్లలోనే కార్పొరేట్‌కు దీటుగా మారాయి. గతంలో ఎలాంటి సదుపాయాలు లేవు. ప్రస్తుతం తాగునీరు, విద్యుత్, లైట్లు, బెంచ్‌లు, కుళాయిలు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ అన్నీ ఉన్నాయి. పిల్లలందరూ ప్రతిరోజు స్కూల్‌కి వెళుతున్నారు. శ్రద్ధగా చదువుకుంటున్నారు.

- మారాం వరమ్మ, విద్యార్థి తల్లి, తల్లంపాడు గ్రామం

పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం



ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టడం వల్ల భాషా ప్రావీణ్యత పెంచుకోవడంతో పాటు ఉన్నత చదువులకు బాగా ఉపయోపడుతుంది. ఆంగ్ల మాధ్యమం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు ప్రయివేట్ స్కూల్‌కు వెళ్లడం మానేసి సొంత గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారు. ఇది మాకు ఎంతో ఉపయోగకరంగా ఉంది.

- అవినాష్, విద్యార్థి, అత్తివరం

నేటి నుంచి వైఎస్సార్ సీపీ ప్రచారం

దొరవారిసత్రం: మండలంలోని సింగనాలత్తూరు, పూలతోట పంచాయతీల్లో శుక్రవారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు మద్దతుగా, జగనన్నను మళ్లీ సీఎం చేసేందుకు కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

నాయుడుపేటలో మేమంతా సిద్ధం

నాయుడుపేటటౌన్ : వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య గురువారం సాయంత్రం నాయుడుపేట పట్టణంలో జగనన్న కోసం మేమంతా సిద్ధం పేరిటా జరిపిన ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. సంజీవయ్యతోపాటు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, పార్టీ నాయకులతో కలసి పట్టణంలో సీఎస్ తేజ సెంటర్ నుంచి ప్రచారం ప్రారంభించారు. కలగూరపేట, బేరిపేట సెంటర్లతోపాటు కూరగాయల మార్కెట్‌లో ఎమ్మెల్యే సంజీవయ్యకు గుమ్మడికాయలు, టెంకాయలతో దిష్టితీసి హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతించారు. కూరగాయల మార్కెట్‌లో ఎమ్మెల్యేతో పాటు నాయకులకు శాలువలు కప్పి సత్కరించారు. మత్స్య మాంస మార్కెట్, బజారు వీధులు, బ్రాహ్మణ వీధి, గడియారం సెంటర్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్య ఇంటింటా వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవ రెడ్డి, మద్దాలి సోమశేఖర్ రెడ్డి, బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, కరింబాయి చెంచయ్య, దార రవి, పాపాడి చంద్రా రెడ్డి, పోట్లాపూడి రాజేష్, పాలేటి నాగార్జున, మీజూరు బాల, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పండ్లు విక్రయించే మహిళను ఓటడుగుతున్న సంజీవయ్య